దానికి కారణం లేకపోలేదు. 'చేతికందొచ్చిన కొడుకు 'అమ్మా నీకు రవ్వల గాజులు నేను తీసుకొస్తాను' అన్నాడు.

గడిచిన రోజుల్లో కోరికలతో పోరాడిన అనుభవాలు తాలూకు మొహం మీద పడ్డ ముడతలు ఆ ఆనందంలో వింతగా మెరుస్తుంటే.

"నీకు వేరే రవ్వల గాజులు ఎందుకు లలితా?" అనిపించింది నాకు.

* * * * *

పాతికేళ్ళ వైవాహిక సంసారంలో నా అర్ధాంగి కోరిక తీర్చడానికి పోరాడి... పోరాడి అలసిపోయిన నా గుండెలో సన్నని బాధ మొదలయింది ఈ మధ్య.

...తల్లికి రవ్వల గాజులు తీసుకు రావడానికి బయలు దేరుతూ అలాగే నన్ను ఆసుపత్రికి తీసుకెళ్ళడానికి బయలు దేరాడు నా తనయుడు.

పట్నం బస్సు మా ఇద్దర్నీ... లలిత ఆలోచనల్నీ మోసుకుంటూ జీవితా కాలం లేటు కాకుండానే పట్నం చేరింది.

* * * * *

నా గుండెలనిపి పోయేట్లు ఎన్ని కోణాల్లో పరీక్ష చేసినా నా పరిస్థితి చేయి దాటి పోయిందన్న సంగతి ఆ డాక్టరుకి అర్ధం అయిపోయింది.

"పెదవి విరిచే ప్రయత్నం కూడా చెయ్యకుండా... నేను పేషెంట్ నన్నా విషయం కూడా వదిలేసి..."చాలా లేట్ చేశారు" అన్నాడు.

'నాకు అర్ధం అయింది నా దండయాత్ర ముగిసిందని" నేను తీరుకోవడానికి కొంచెం సేపు పట్టింది.

మెల్లగా కళ్ళు తెరిచాను. ఎదురుగా కుమార రత్నం. చేతులో రవ్వల గాజుల్తో.

చుట్టూ చూశాను. డాక్టర్ కనిపించలేదు... హమ్మయ్య అనుకున్నాను."

"డాక్టరేమన్నాడు నాన్న" అడిగాడు వాడు.

"ఫరవాలేదు ఇంకా వాడికి తెలియలేదు. డాక్టర్ ఫరవాలేదన్నాడ్రా... అమ్మకి గాజులిచ్చి రెండు రోజులాగి రా అన్నాను.

"నా దగ్గర వళ్ళూ లవి పెట్టి వూరికి బయలు దేరాడు వాడు..."

ఇప్పుడు నాకు ప్రశాంతంగా వుంది. ఆమె కోర్కె నేనే తీర్చాననిపించింది. నా కళ్ళు మూతలు పడుతున్నాయి.... హృదయం గాలిలో తేలిపోతోంది. భూగోళం బంతిలా కనిపిస్తోంది. కొడుకు తెచ్చిన రవ్వల గాజులు చూసుకొని ఆ ముడతలు పడ్డ మొహంలో ఎంత ఆనందం... నా ఆత్మ శాంతించింది.

* * * * *

ఎంత చూసినా చంద్రుడు ఆకాశంలోకి రావట్లేదు. ఎలా వస్తాడు. పాతిక ముప్పయి సంవత్సరాల నాతో దోబూచులాడి ఈ రోజు తనకన్నా ఎక్కువగా తెల్లని చీరలో... బొట్టులేని మొహంతో మెరుస్తున్నా లలితను చూడలేకేమో... మొహం దాచేశాడు. ●

# చివరితప్పు

'గురుమూర్తి' వయను నలభై రెండు. అతను ఎప్పుడో హెడ్‌కానిస్టేబుల్ కావలసినవాడు. కానీ చేసిన తప్పు చేయకుండా ఎప్పుడూ ఏదో ఒక తప్పు చేస్తూండడంతో ఇంకా పోలీస్ కానిస్టేబుల్‌గానే వున్నాడు. ఇప్పుడు అతనున్న ఊరికి బదిలీ మీద వచ్చి రెండురోజులయ్యింది.

ఆరోజు సాయంత్రం ఒక యువతి వరిగెత్తుకుంటూ పోలీస్ స్టేషన్‌కొచ్చింది. చెట్లు లేని చోటు ఆముదపు చెట్టే మహా వృక్షమన్నట్లు ఆ సమయంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. లేక పోవడంతో హెడ్ కానిస్టేబుల్ 'వెంకటపతి' "... ఏమిటమ్మాయ్... ఏమిటి నీ సమస్య..." అని ఠీవిగా అడిగాడు.

"... సార్! నా పేరు 'దేవకి'. రెండేళ్ళ క్రితం నాకు పెళ్ళయ్యింది. పదిహేను వేల రూపాయల కట్నంతో సకల లాంఛనాలతో పెళ్ళి జరిగింది. అయినా ఇంకా పుట్టింటి నుండి డబ్బు తెమ్మని 'భర్త' అనే 'లైసెన్స్' తగిలించుకున్న నా మొగుడు నన్ను వేధిస్తున్నాడు... ఈ రోజు నన్ను చంపడానికి కూడా ప్రయత్నించాడు.. దయచేసి నన్ను కాపాడండి. మానాన్న పేరు..." ఆ యువతి మాటలు పూర్తిగాక మునుపే..."...అవు... ఆపేసేయ్... విషయం అర్ధమైపోయింది. ఆ రాస్కెల్‌ను పిలిపించి నీ కాపురం చక్కదిద్దే ప్రయత్నం చేస్తాను. అప్పటి వరకూ నువ్విక్కడే వుండు. లేకపోతే వాడు మళ్ళీ నిన్ను చంపేందుకు ప్రయత్నించవచ్చు..." అన్నాడు హెడ్ కానిస్టేబుల్ వెంకటపతి.

ఆ వెంటనే ఎస్.ఐ.కి ఫోన్ చేసి... "సార్! ఇక్కడొక అందమైన కేసుంది. మీరేమైనా చూస్తారా?" అని అడిగాడు హెడ్ కానిస్టేబుల్.

"ఆ కేసు పేరు దేవకి అవునా?" అని ప్రశ్నించాడు ఎస్.ఐ.

"అవును సార్. ఆ కేసు పేరు మీకెలా తెలిసింది?" ఆశ్చర్యంగా అడిగాడు వెంకటపతి'.

"దాని మొగుడు నా దగ్గరకొచ్చాడు. వాడికి మంచి కట్నంతో మరో పెళ్ళి జరగబోతోందిట... కాబట్టి దేవకికి లాకప్‌డెత్ ప్రెజంటేషన్ ఇవ్వమని రిక్వెస్ట్ చేశాడు. బేరం కూడా కుదిరింది. పనిలో పని 'రేప్' అంటారు చూడూ... అది కూడా లాగించేయొచ్చు. ఫస్ట్ ఛాన్స్ మాత్రం మొన్న ట్రాన్స్‌ఫర్ మీద వచ్చిన మన గురుమూర్తికి ఇవ్వండి. అతను ఇలాంటి వాటిల్లో 'ఎక్స్‌పర్ట్' అని విన్నాను. అతను నైట్ డ్యూటీకి వస్తాడనుకుంటాను. నాకోసం ఎదురు చూడొద్దు." మాట్లాడక ఫోన్ డిస్కనెక్ట్ చేశాడు ఎస్.ఐ.

గురుమూర్తి డ్యూటీకి రాగానే విషయం చెప్పాడు హెడ్ కానిస్టేబుల్ వెంకటపతి.



"అట్నే... నేనిలాంటివన్నీ చూశేశాను' నవ్వాడు గురుమూర్తి.

"అబ్బో... నీలాంటి మగాడు ఎక్కడని కాదుగానీ ఎస్.ఐ. గారు చెప్పారు గదా అని" హెడ్ కానిస్టేబుల్ దీర్ఘం తీయగానే.

సరే... ఇదే చివరి తప్పు. ఇకపై ఇలాంటివి చేయకూడదు అని తనకు తాను నచ్చచెప్పుకుని "నడే ఈసారికి లాగించేస్తా" అని హెడ్ కానిస్టేబుల్‌తో చెప్పి గురుమూర్తి లాకప్ రూమ్‌లోకెళ్ళి అటువైపు తిరిగున్న ఆ యువతి చీర కొంగుపట్టి ఓ గుంజు గుంజడంతో చీర మొత్తం ఊడి గురుమూర్తి చేతిలోకి వచ్చింది. ఆ ఊపుకి ఇటువైపు తిరిగిన ఆ యువతి మొహం చూడగానే... కాలం ఆగిపోలేదు. భూకంపం రాలేదు గానీ గురుమూర్తి రాతి గుండె మాత్రం బీటలు వారింది. అతను 'నిర్జీవి' అయ్యాడు. మరో తప్పు చేయడానికి అవకాశం లేకుండా ఆ యువతి గురుమూర్తి కన్నకూతురు 'దేవకి'.

గురుమూర్తి మరణంతో మిగిలిన రక్షకభటులు వికల మనస్కులై నూడినందుకు వుండినందున ఆ పూట ఓ యువతి మాన ప్రాణాలతో 'లాకప్' రూమ్ నుండి క్షేమంగా బయటపడింది.

— రామగిరి వీరరాఘవులు